కరుగుతున్న ఉప్పు

నరసాపురం-నవభూమి:సాగు విస్తీర్ణం తగ్గడానికి కారణాలెన్నో..ఇక్కడ పండిన ఉప్పు పంటను కృష్ణా, ఏలూరు, రాజమహేంద్రవరం, అమలాపురం తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. హోల్‌సేల్ వ్యాపారులు రైతుల నుంచి కొనుగోలు చేసి మార్కెట్‌లో అమ్ముతుంటారు. రిటైల్ మార్కెట్‌లో ఉప్పు రాశులు కేజీ రూ.25పైనే ఉంది. కానీ రైతులకు రూ.5 కూడా ఇవ్వడం లేదు. ఈ కారణంగానే గిట్టుబాటు కాక చాలా మంది రైతులు సాగుకు ఆసక్తి చూపించడం లేదు. ఇటు ప్రభుత్వం కూడా ఈ పంటకు గిట్టుబాటు కల్పించలేదు. కనీసం రైతులకు రుణాలు కూడా ఇవ్వడంలేదు. మరో కారణం నల్లిక్రిక్.. పోటుపాటులకు సముద్ర నీరు పొలాల్లోకి పోటెత్తుతుంది. ఈ కారణంగా కొన్నిసమయాల్లో పంటలు మునిగి పెట్టుబడు లన్నీ నీటి పాలవుతున్నాయి. నల్లిక్రిక్ పూడిక పనులు చేపట్టకపోవడం వల్లే కొంతమంది రైతులు సాగుకు మొగ్గు చూపడం లేదు.మొదలైన ఉప్పు మడులు ఉప్పు పంట ప్రకృతిపైనే ఆధారపడి పండుతుంది. ఎండ ఎంత తీవ్రతగా ఉంటే దిగుబడి అంత ఎక్కువగా ఉంటుంది. డిసెంబరులో మడులు కట్టే పనులు మొదలుపెడతారు. ఫిబ్రవరి వరకు ఈ పనులు జరుగుతాయి. ప్రతిరోజు మడుల్లో నీరు పెట్టి ఉదయం నుంచి సాయంత్రం వరకు మట్టిని తొక్కుతుంటారు. ఇలా భూమి గట్టిబడిన తరువాత ఆ మడుల్లో నీరు నింపుతారు. ఎండలకు ఆ నీరు ఎండి ఉప్పుగా మారుతుంది. అత్యధికంగా ఏప్రిల్, మేలోనే దిగుబడి వస్తుంది. ఎకరానికి 30 నుంచి 40 వేల వరకు ఖర్చవుతుంది. ప్రకృతి అనుకూలించి ధర పలికితే రూ.70 వేల వరకు ఆదాయం వస్తుంది. ఈ విధంగా వచ్చిన ఆదాయాన్ని రైతులు మిగిలిన ఆరు నెలలు కుటుంబ పోషణకు వినియోగించుకుంటారు.

కోరుకొల్లు పెద్దింట్లమ్మ తల్లి జాతర మహోత్సవం

అత్యంత వైభవంగా కనుల పండుగ వేలాదిమందికి భారీ అన్నదానం

దెందులూరు . మార్చి 12 నవభూమి :పరిధిలోని భీమడోలు మండలం గుండుగోలను శివారు గ్రామం కోరుకోల్లు గ్రామపం చాయతీ పరిధిలోని గ్రామ దేవత శ్రీ పెద్దింట్లమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా వేద పండితులు ప్రధాన అర్చకులు వడగం రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర ప్రారంభించారు. శ్రీ పెద్దింట్లమ్మ తల్లి అమ్మవారిని గుండుగోలను గ్రామ ప్రముఖులు దాట్ల సీతారామరాజు. ఆలయ కమిటీ సభ్యులు పట్టాపు వీరబ్రహ్మం. జి అప్పలరాజు బి హెచ్ పెద్దిరాజు. దాట్ల సుబ్బరాజు. బి హెచ్ కృష్ణార్జున రాజు తో పాటు పలువురు కోరుకొల్లు గ్రామస్తులు పెద్దింట్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో జాతరకు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఏలూరులో ఒకటి తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాలకై ప్రకటన

దెందులూరు మార్చి 12 నవభూమి :గోపన్నపాలెంలోని పి.ఎం.శ్రీ కేంద్రీయ విద్యాలయ ఏలూరు నందు ఒకటవ తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశముల కొరకు ప్రకటన వెలువడింది.ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా మార్చి 7వ తేదీ నుంచి మార్చి 21వ తేదీ వరకు స్వీకరించబడతాయి . రెండో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఖాళీలను బట్టి విద్యాలయంలోనే ఆఫ్ లైన్ ద్వారా ఏప్రిల్ రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి.మరిన్ని వివరములు కొరకు లేదా సందర్శిం చగలరు.ఒకటో తరగతిలో ఆన్లైన్ ప్రవేశము కొరకు సందర్శించగలరు. ప్రవేశములన్నీ అర్హులైన అందరికీ కేంద్రీయ విద్యాలయ సంఘటన అడ్మిషన్ నియమాల అనుగుణంగా జరుగుతాయని ప్రిన్సిపల్ శ్రీ భూర్ సింగ్ మీనా గారు తెలియపరిచారు.

చల్లచింతలపూడిలో క్యాన్సర్‌పై ఇంటింటా పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

దెందులూరు మార్చి 12 నవభూమి :తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా అందరికీ క్యాన్సర్ పరీక్షలు క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యమని నినాదంతో గ్రామ గ్రామాన 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఎన్ఎంలు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి రొమ్ము క్యాన్సర్ నోటి క్యాన్సర్ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ బిపి .షుగర్. హిమగ్లోబిన్ పరీక్షలను ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తుందని చల్ల చింతలపూడి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఎంఎల్ హెచ్పి నంబూరి త్రివేణి. హెల్త్ అసిస్టెంట్ కంటేటి సత్యనారాయణ అన్నారు. దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామ పరిధిలోని కొత్త కమ్మవారిగూడెం పాత కమ్మవారిగూడెం యాదవుల పేట గౌడ వీధిలో ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం చీకట్ల లీలా మరియు సిబ్బందితో కలిసి అందరికీ క్యాన్సర్ పరీక్షలు అనే కార్యక్రమం పై ఇంటింటి సర్వే రక్తనమునా సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

క్రీస్తు శిలువ శ్రమల ధ్యానం

ఉప్పలగుప్తం (నవభూమి) :చల్లపల్లి వైరుపేట నుండి అంబేద్కర్ నగర్ ఆర్.సి.యం దేవాలయం వరకు బహిరంగ పరిశుద్ధ సిలువ మార్గం జరిగింది. విచారణ గురువులు ఫా,, నత్త పౌల్ ఆధ్వర్యంలో మానవాళి రక్షనకి క్రీస్తు పడిన కష్టాలను ధ్యానిస్తూ పూరవీధులగుండ యేసు సిలువను మోస్తూ, శోక గీతాలు ఆలపిస్తూ చల్లపల్లి దేవాలయానికి చేరుకొని పరిశుద్ధ దివ్యబాలిపూజా సమర్పించడం జరిగింది. సుమారు 150 విశ్వాసులు వివిధ గ్రామాలనుండి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక విచారణ గురువులు ఫా నత్త పౌల్ , ఉపదేశి మాస్టారు చెల్లి సొలొమోను రాజు, కౌన్సిల్ ట్రెసరర్, మరియు సంఘ పెద్ద జంగా శ్రీనివాస రావు, కన్యాస్త్రీలు, దీక్షపరులు జంగా రమేష్ బాబు, బడుగు వినయ్ సాగర్, ఉపదేశి మాస్టార్లు ధోనిపాటి బాలస్వామి, బడుగు ఫ్రాన్సిస్, పినిపే రాజు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగించవద్దు

కమిషనర్ సూర్య తేజ

నెల్లూరు,మార్చి 12,(నవభూమి)::రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిషేధిత సింగల్ యూస్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వినియోగించవద్దని,ప్రత్యామ్నాయంగా జౌళి,నార, గుడ్డ సంచులను వాడాలని కమిషనర్ సూర్యతేజ సూచించారు.పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 50వ డివిజన్ పినాకిని పార్క్,రంగనాయకులపేట,ఉప్పరపాలెం తదితర ప్రాంతాల్లో కమిషనర్ బుధవారం పర్యటించారు.పినాకిని పార్కును పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ పార్కు నిర్వహణకు అదనపు సిబ్బందిని నియమించుకుని, ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్,హార్టికల్చర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఆదివారం జరగనున్న రంగనాథస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని మాడవీధులలో ఎలాంటి ఆక్రమణలు లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.దేవస్థానం పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఎలాంటి భంగం వాటిల్లకుండా అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టాలని,క్రమం తప్పకుండా వీధులను శుభ్రం చేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్లపై ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రైన్ కాలువల ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న రాంపులను తొలగించి,పూడికతీత పనులను చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు కాకుండా బహిరంగంగా డ్రైను కాలువల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని కమిషనర్ ఆదేశించారు.పర్యావరణహితానికై 120 మైక్రాన్స్ కన్నా తక్కువ స్థాయి కల సింగల్ యూస్ ప్లాస్టిక్ ఉత్పత్తులైన క్యారీ బ్యాగులు,గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు,స్పూనులు తదితర ఉత్పత్తుల వినియోగంపై ప్రజలంతా అవగాహన పెంచుకొని ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని కమిషనర్ సూచించారు.అనంతరం స్థానిక పాత మున్సిపల్ ఆఫీసు ప్రాంగణంలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించారు.క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్. ఇ. రామ్ మోహన్ రావు,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా,అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,వార్డు సచివాలయ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యాలను నెలాఖరు నాటికి పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, మార్చి 12: నవభూమి :2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేటాయించిన లక్ష్యాలను నెలాఖరునాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. బుధవారం అనంతపురం ఆదిమూర్తి నగర్‌లోని జిల్లా హార్టికల్చర్ కార్యాలయంలో ప్రాథమిక రంగంలోని వ్యవసాయ అనుబంధ శాఖలు అయినటువంటి పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, ఉద్యానవనం, ఏపీఎంఐపీ, సిరికల్చర్, మార్కెటింగ్, ఫిషరీస్, కోఆపరేటివ్, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత నెలలో జరిగిన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమంలో ఎం ఓ యూ చేసుకున్న వివిధకంపెనీలతో సంప్రదింపులు జరిపి ఆ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ సంబంధించి జరగబోయే కలెక్టర్ల సమావేశం నందు గౌరవ ముఖ్యమంత్రి కి వివరించే అవకాశం ఉంటుందని, కావున అధికారులు దీనిపై దృష్టి పెట్టి పనులు వేగవంతంగా చేసేందుకు కృషి చేయాలన్నారు. అలాగే అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ యాన్యువల్ ఈవెంట్ గా చేయాలని ప్రభుత్వానికి ఒక డిఓ లెటర్‌ను తయారు చేసి పంపాలన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్లాంటేషన్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చిన్న నర్సరీలు, కొత్త గార్డెన్స్, వ్యక్తిగత వ్యవసాయ చెరువులు, నీటి వనరుల కమ్యూనిటీ ఫామ్ పాండ్‌ల ఏర్పాటు, రక్షితసాగునీరు, ఇంటిగ్రేటెడ్ పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ - ప్యాక్ హౌస్‌లు, ఇంటిగ్రేటెడ్ పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ - రైపెనింగ్ ఛాంబర్స్, సోలార్ కోల్డ్ రూమ్‌లు, మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కలెక్షన్ సెంటర్‌ల ఏర్పాటు, గ్రామీణ మార్కెటింగ్, హార్టికల్చర్ మెకనైజేషన్ తైవాన్ స్ప్రేయర్స్, హార్టికల్చర్ మెకనైజేషన్ తైవాన్ స్ప్రేయర్స్, హైబ్రిడ్ కూరగాయల విత్తనాలు, శాశ్వత పెండల్స్, ట్రెల్లీస్, ఆయిల్ పామ్ తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేసి నిర్దేశించిన కాలవ్యవధి లోపల లక్ష్యాలను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.మైక్రో ఇరిగేషన్ కు సంబంధించి 18 వేల హెక్టార్లకు గాను ఇప్పటివరకు పదివేల హెక్టార్లు మాత్రమే ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యాలను సాధించారని, మిగతా టార్గెట్ ను ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని మైక్రో ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.అనంతపురం జిల్లా నందు సిరికల్చర్ ఏరియా ప్రతి సంవత్సరం రోజురోజుకు ఎందువల్ల తక్కువగా ఉందని, దీనికి గల కారణాలను తెలుసుకుని, సిరి కల్చర్ ఏరియాను పెంచేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదికలు పంపేందుకు తగు చర్యలు తీసుకోవాలని సిరికల్చర్ అధికారులకు సూచించారు. ఏపీ మార్క్ ఫీడ్ కు సంబంధించి కందులు కొనుగోలుపై ఏ విధంగా కొనుగోలు చేస్తున్నారు అధికారుల వద్ద నుండి సమాచారాన్ని తెలుసుకొని వారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. పప్పు సెనగ పంట కనీసం మద్దతు ధరతో కొనుగోలు చేయుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని సంబంధిత రైతులు రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలియజేశారు.ఈ సమావేశంలో హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఏడి మార్కెటింగ్ సత్యనారాయణ చౌదరి, ఫిష్ రీస్ డిడి శ్రీనివాస్ నాయక్, డిసిఓ అరుణ కుమారి, డిఎం ఏపీ మార్క్ ఫెడ్ పెన్నేశ్వరి, సిరికల్చర్ అధికారులు, మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగానికి

10 ఎకరాల వరకు రాయితీ వర్తింపజేసి ఆదుకోండి

- ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం,మిగతా రైతులకు 90 శాతం రాయితీ వర్తింపజేయండి
- జిల్లా రైతాంగ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అనంతపురం మార్చి 12 నవభూమి :సత్య సాయి అనంతపురం జిల్లా రైతాంగానికి వ్యవసాయ సంక్షేమ పథకాలలో ప్రత్యేక మినహాయింపు ఇచ్చి 10 ఎకరాల వరకు వర్తింపుజేసేలా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వుల ఇవ్వాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.శాసనసభ సమావేశాల సందర్భంగా బుధవారం జీరో ఆవర్ లో ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగ సమస్యలపై ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. 2014 నుంచి 2019 వరకు అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో అనంతపురం ఉమ్మడి జిల్లాను ప్రత్యేక దృష్టితో చూస్తూ వ్యవసాయ పరికరాలను పెద్ద రైతులకు 90 శాతం సబ్సిడీతో అప్పట్లో రైతులకు 10 ఎకరాల వరకు వర్తించేలా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. గత వైసిపి పాలనలో పెద్ద రైతులకు 45 శాతం సబ్సిడీతో మిగతా ఎస్సీ , ఎస్టీ రైతులకు 50% రాయితీ తో వ్యవసాయ పరికరాలను అందించడం వల్ల ప్రస్తుతం ఈ ఉమ్మడి జిల్లాల్లో వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిపోయి అన్నదాతలు అప్పుల్లో కూరుకపోయిన విషయాన్ని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమను మరియు ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నారని , ఆ దిశగా అన్నదాతలు అడుగులు వేయాలంటే సత్యసాయి ,అనంతపురం ఉమ్మడి జిల్లా రైతాంగం ప్రయోజనాల కోసం ఒకొక్క రైతుకు 10 ఎకరాల వరకు వ్యవసాయ రంగంలో మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే వ్యవసాయ రంగంలో పెద్ద రైతులకు 90% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీలకు 100% రాయితీతో డ్రిప్పు, స్ప్రింకర్లు,వ్యవసాయ పరికరాలు అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. రాయలసీమకు మరి ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగ ప్రయోజనాల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం ,ఆ దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.

పంచాయితీ కార్యదర్శులపై అధిక పని భారం ఒత్తిడి తగ్గించాలి

కౌతాళం, మార్చి12 (నవభూమి) :పంచాయితీ కార్యదర్శులు ఎదు ర్కొంటున్న అధిక పని భారం ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ కార్య దర్శులు పంచాయతీ కార్యదర్శులు యోగేశ్వర్ రెడ్డి అబ్దుల్ వాహిద్, వెంకటేష్, ఆంజనే యులుమంజు, గౌస్, బసవరాజ్, నాగేంద్ర అన్నారు. ఈ మేరకు ఎంపీడీవో సత్తన్న కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు వివిధ రకాల సర్వేలు మరియు ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాలు తమకు అప్పగించడంతో సెలవు దినాలు, పండుగ దినాలలో పని చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు . పంచాయతీ కార్యదర్శులకు అధిక పని భారం అప్పగించడం వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నామని పేర్కొన్నారు. అధిక పని భారంతో సమస్యలు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

దెందులూరు. మార్చి 12 నవభూమి :బోదకాలు వ్యాధిగ్రస్తులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అప్పుడే బోదకాలు మీద ఇతర ఇన్ఫెక్షన్ రాకుండా ఉంటాయని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్.మాలిని సూచించారు స్థానిక ఏలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం పవర్ పేట లో 24 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులకు బోదకాలు క్లీన్ చేసుకోవడానికి మార్బుడిటీ మేనేజ్మెంట్ కిట్స్(ఒక టబ్బు ఒక మగ్గు ఒక టవలు, ఒక సోపు, 2 ఆయింట్మెంట్) అందజేశారు ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ బోదకాలు మురికి కాలువలో పెరిగే ఆడ క్యూలెక్స్ దోమ కుట్టడం వలన బాధకాల సంక్రమిస్తుందని ఈ బోధ వ్యాధి కాళ్లు, చేతులు, రొమ్ము, మరియు ఇతర అవయావలుకి కూడా రావచ్చని దీనికి మందులు లేవని పరిశుభ్రత ఒక్కటే మార్గమని సూచించారు అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు బాధకాలు ఏ విధంగా క్లీన్ చేసుకుని ఆయింట్మెంట్ ఎలా రాసుకోవాలో సోదాహరణంగా చేసి చూపించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.గౌతమ్, రోహిత్, భార్గవి బసవరాజు హెల్త్ సూపర్వైజర్ ఝాన్సీ హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచండి

విద్యార్థులకు స్టేషనరీ అందించిన మేయర్ స్రవంతి జయవర్ధన్

నెల్లూరు,మార్చి 12,(నవభూమి)::మార్చి నెల 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలలో నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆకాంక్షించారు. కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్లో నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 1425 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన స్టేషనరీ సామాగ్రిని మేయర్ బుధవారం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్‌మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఏలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా ముగించాలని సూచించారు.ప్రైవేటు స్కూళ్లకు దీటుగా మున్సిపల్ హైస్కూళ్ల విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి నెల్లూరు నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని 16 మున్సిపల్ హైస్కూళ్ల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోద కొండమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి 20 వేల రూపాయలను విరాళంగా అందజేసిన భక్తులు

మాడుగుల మార్చి 12 నవభూమి :మాడుగుల మండలంలోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు 20 వేల రూపాయలను విరాళంగా అందజేశారు .గ్రామానికి చెందిన పేలూరి సింహాచలం లక్ష్మీ దంపతుల కుమారుడు పేలూరి గణేష్ ప్రవలిక దంపతులు అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు 20 వేల రూపాయ లను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ అభినందించారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు , ఎంపీటీసీ ముమ్మిన రమణ బాబు , జాజి మొగ్గల చిరంజీవి , గెంజి జగదీష్ , అప్పాన నాయుడు , కలిమి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీలను తక్షణమే అమలు చేయాలి

పెద్దకడబూరు మార్చ్ 12 (నవభూమి) :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు.అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్-6 పథకాలను అమలు చేయాలని అన్నారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేశ్,మండల కన్వీనర్ తిక్కన్న,మండల కమిటీ సభ్యులు దేవదాసు,శ్రీనివాసులుఈరన్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎన్నికల ముందు సామాన్య ప్రజలకు ఇచ్చిన సూపర్-6 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలతోపాటు సిపిఎం నాయకులు కూడా రోడ్లపైకి వచ్చి ధర్నాల నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్ గురువారం 13 మార్చి 2025

నేడు రైల్వే జీఎం వస్తారు.. ఏం చూస్తారో!

రాజమహేంద్రవరం-నవభూమి దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఈ నెల 12న రానున్న విషయం విదితమే. అయితే ఆయన పర్యటన వస్తారు..వెళ్తారు.. అనే మాదిరిగా సాగనుంది. గతంలో జీఎం తనిఖీలు ఉంటే స్టేషన్ ఆసాంతం పరిశీ లించడం జరిగేది.ఉద్యోగుల క్వార్టర్లతో సహా అన్నిటినీ ముస్తాబు చేసేవాళ్లు. ప్రయాణికుల సదుపాయాలు, ట్రాక్‌లు, యాక్సిడెంట్ రిలీఫ్ వ్యాన్, పరిశుభ్రత, ఆహారం, ధరలు వంటివి జీఎం, ఆయనతో పాటు ఉండే ఉన్నతాధి కారులు గమనించి తగు చర్యలు తీసుకోవడం ఉండేది. ఇప్పుడు నిధుల కొరత వల్ల భద్రతా పనులకే పరిమిత మయ్యారని అంటున్నారు. దీంతో ఎన్నో నెలల నుంచీ పనిచేయకపోయినా పట్టింపులేకుండా ఇప్పుడు జీఎం వస్తున్నారని ఓ మూడు పరిశుభ్రత యంత్రాలను తీసు కొచ్చి పెట్టారు. బాగానే ఉన్న కుర్చీలను సైతం తీసేసి స్టీలు కుర్చీలు వేశారు. నిధుల కొరత వల్ల ఉన్నంతలో సరిపెట్టారు. వాస్తవానికి ఆయన గత నెల 9న రావాల్సి ఉంది. కానీ కొన్ని పనులు పూర్తి కాకపోవడంతో తేదీ లను పొడి గిస్తూ వచ్చారు. ముఖ్యంగా రాజమండ్రి రైల్వే స్టేషన్‌ని రూ.273 కోట్లతో తీర్చిదిద్దనున్నారు. వీటిని పుష్కరాలకు.. అంటే ఇంకా రెండేళ్లలో ఎట్టి పరిస్థితు ల్లోనూ పూర్తి చేయాలని ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. ఈ నేప థ్యంలో జీఎం రాజమండ్రిలో ఎంత వరకూ సమయం గడుపుతారో అనే సందేహం ఉత్పన్నమవుతోంది. అభి వృద్ధి పనుల్లో భాగంగా తూర్పు రైల్వే స్టేషను వైపు భవనానికి జీఎం వచ్చినప్పుడు శంకుస్థాపన చేయించా లని అనుకున్నా అదీ జరిగేట్లు లేదు. ఎందుకంటే అభి వృద్ధి పనులు టెండర్ స్థాయిని దాటలేదు..

అనంతలో హోరెత్తిన 'యువత పోరు'

◆ నిరుద్యోగ యువతకు భృతి, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని నేతల డిమాండ్ ◆ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ సాగిన ర్యాలీ

◆ భారీగా తరలివచ్చిన విద్యార్థులు, యువకులు, వైసీపీ శ్రేణులు ◆ అనంతపురంలోని జెడ్పీ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను వినతిపత్రం అందజేత ◆ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

అనంతపురం, మార్చి 12 నవభూమి :విద్యార్థి, యువత సమస్యలే అజెండాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన 'యువత పోరు' హోరెత్తింది. ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో యువత కదంతొక్కారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు భృతి అందించాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుంది. దారిపొడుగునా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిదానాలు చేస్తూ యువత ముందుకు సాగింది. కలెక్టరేట్ వద్ద వైసీపీ నేతలు ప్రసంగించాక జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువత, విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అనంత వెంకటరామిరెడ్డి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు ఫీజురీయింబర్స్ మెంట్ అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రతి త్రైమాసికానికీ డబ్బులు తంచనుగా జమ అయ్యే పరిస్థితులు ఉండేవని, కానీ నేడు 5 త్రైమాసికాలు గడిచిపోయినా బకాయిలు పడిపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారన్నారు. నిరుపేదల ఇళ్ల నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు తయారు కావాలన్న సమున్నత లక్ష్యంతో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నేడు సకాలంలో అందడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి రీయింబర్స్ నిధులు రాకపోవడంతో అప్పులు చేసి తల్లిదండ్రులు కొందరు ఫీజులు కట్టుకుంటున్నారని, చివరకు ఆ అప్పులు తీర్చలేక సతమతం అవుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో ఫీజులు కట్టలేని విద్యార్థులను కాలేజీలకు రావొద్దంటూ యాజమాన్యాలు చెబుతున్నాయని, దీంతో పిల్లలు పనులకు వెళ్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా గత ఏడాది జనవరిమార్చి త్రైమాసికానికి, ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయకుండా ఇదే కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయన్నారు. ఎన్నికలు అయిన తర్వాత జూన్‌లో అయినా ఇచ్చారా అంటే అదీలేదన్నారు. అప్పటి నుంచి ఇదే సమస్య ఉందన్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో ఇవ్వాల్సిన వసతి దీవెన పరిస్థితి కూడా అంతేనని పేర్కొన్నారు. 2024 జనవరి మార్చి, ఏప్రిల్ జూన్, జూలై సెప్టెంబర్, అక్టోబర్ డిసెంబర్, 2025 జనవరి మార్చి త్రైమాసికాలకు సంబంధించి ఒక్కో త్రైమాసికానికి రూ.700 కోట్ల చొప్పున రూ.3,500 కోట్లు బకాయి పెట్టారన్నారు. ఇవి కాకుండా వసతి దీవెన కింద మరో రూ.1100 కోట్లు ఇవ్వాలని, మొత్తంగా చదువుకుంటున్న విద్యార్థులకు పడ్డ బకాయిలు రూ.4,600 కోట్లు అని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ సహా వసతి దీవెన పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉన్న ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఈ రెండు పథకాలకు ప్రతి ఏటా రూ.3,900 కోట్లు కావాలని, గత ఏడాది ఇచ్చింది సుమారు రూ.700 కోట్లు అయితే ఈ ఏడాది బడ్జెట్లో పెట్టింది రూ.2,600 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. అయితే ఈ పథకాల కోసం కావాల్సింది రూ.7,100 కోట్లు అని తెలిపారు. పిల్లలను చదువులకు దూరం చేసే కూటమి ప్రభుత్వ కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా యువతకు ఇచ్చిన హామీలను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 20 లక్షల ఉద్యోగాలు లేదా ప్రతి నెలా ప్రతి నిరుద్యోగికీ రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల ప్రణాళికలో పెట్టారన్నారు. ఈ హామీని అమలు చేయాలంటే ఏడాదికి రూ.7,200 కోట్లు ఖర్చు చేయాలని, కానీ గత ఏడాది పెట్టిన బడ్జెట్లో కేటాయింపులు లేవన్నారు. ఈ ఏడాది కూడా ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం అత్యంత శోచనీయమన్నారు. ఇక ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో 17 కొత్త మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టామని, అందులో 5 కళాశాలల్లో తరగతులు గత ప్రభుత్వంలోనే ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. మిగిలిన వాటిలో తరగతులు ప్రారంభించాల్సి ఉండగా ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరించడానికి యత్నిస్తోందని పేర్కొన్నారు. ఇచ్చిన మెడికల్ సీట్లను కూడా వద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం దురదష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకుని ప్రభుత్వ ఆధీనంలోనే కాలేజీలను నడపాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని.. ఈ రెండు పథకాలకు సరిపడా నిధుల విడుదలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు పెంచి సకాలంలో వాటిని విడుదల చేయాలని కోరారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని, గత ఏడాది బకాయిలతో పాటు చెల్లించాలన్నారు. పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేసే చర్యలను విరమించుకోవాలని తెలిపారు. యువత పోరుకు ఐక్య విద్యార్థి, యువజన, కుల సంఘాల నేతలు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి, వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు, మునిసిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలరులు, ఇతర ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల జిల్లా, నియోజకవర్గాల అధ్యక్షులు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు.

నేటి నుండి శ్రీ జనార్ధన స్వామి శ్రీదేవి,భూదేవి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం

సోమవరపుపాడులో శ్రీ జనార్ధన స్వామి కళ్యాణ మహోత్సవం

దెందులూరు మార్చి 12 నవభూమి :దెందులూరు మండలం సోమ వరపు పాడు గ్రామంలోని శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం 13వ తేదీ నుండి 17 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహిస్తున్నామని శ్రీ జనార్ధన స్వామి ఆలయ కమిటీ చైర్మన్. గోపన పాలెం గ్రామ ప్రముఖులు చలసాని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని ప్రముఖ సిద్ధాంతి బ్రహ్మశ్రీ ఎల్ ఎస్ వి శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వి గోపాలకృష్ణ అధ్యక్షతన శ్రీ జనార్ధన స్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవాన్ని ఐదు రోజులు పాటు అత్యంత వైభవంగా నెరవేస్తున్నామని ఆలయ నిర్వహకులు చలసాని శ్రీధర్ బాబు తెలిపారు. 17వ తేదీ ఉత్సవాల ఆఖరి రోజున భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సోమవరపుపాడు శ్రీ జనార్ధన స్వామి దేవస్థానం ధర్మకర్త చలసాని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ ఐదు రోజులపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు. కోలాటం తదితర కార్యక్రమాలను భక్తి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని శ్రీ జనార్ధన స్వామి దేవస్థాన ధర్మకర్త చలసాని శ్రీధర్ బాబు దంపతులు తెలిపారు.

వైసిపి ఆధ్వర్యంలో అమలాపురంలో భారీ ర్యాలీ ధర్నా

అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

పలు డిమాండ్‌లతో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

అమలాపురం మార్చి 12. నవభూమి: రాష్ట్ర వైయస్ ఆర్ పార్టీ పిలుపుమేరకు యువత పోరు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కూటమి ప్రభుత్వం విధానాలను నిరశిస్తూ బుధవారం ఆపార్టీ కార్య కర్తలు నాయకులు ధర్నా చేపట్టారు. పలు డిమాండ్లతోల కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ రాజకుమారికి వైసీపీ నేతలు. అందజేశారుఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా వివిధ నియోజకవర్గాలకు చెందిన ఇంచార్జీలు మాజీ ఎం ఎల్ ఏ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు. జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాజీ ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు. చిర్ల జగ్గిరెడ్డి.పిల్లి సూర్య ప్రకాష్. పినిపే శ్రీ కాంత్ పొన్నాడ సతీష్ కుమార్ పాముల రాజేశ్వరి. వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లిబ ోయిన శ్రీనివాసరావు సంసాని బుల్లి నానీ. దంగేటి రాంబాబు. కడిమి చిన్నవరాజు కుడిపూడి భరత్ భూషణ్. కుంచే వెంకట రమణ పినిపే జయరాజు జున్నూరి వెంకటేశ్వరరావు గన్నవరపు శ్రీ నివాస్ రెడ్డి నాగేంద్ర మణి షేక్ అబ్దుల్ ఖాదర్. విత్తనాల శేఖర్.కేత భానుతేజ. చిత్రపు రామకృష్ణ. గెడ్డం సంపదరావు వంగా గిరిజా కుమారి వంటెద్దు వెంకన్న నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 13వ వైసిపి ఆవిర్భావ దినోత్సవం పతాక ఆవిష్కరణ

ఉప్పలగుప్తం (నవభూమి):దేవి సెంటర్లో ఉప్పలగుప్తం మండల వైసిపి కార్యకర్తలు నాయకుల నడుమ వైసీపీ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఉప్పలగుప్తం గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి గడ్డం సంపద రావు , మండల సర్పంచ్ సమైక్య అధ్యక్షుడు సర్పంచ్ కడిమి చిన్నవరాజు, చిక్కం బాలసుబ్రమణ్యం, సర్పంచ్లు జున్నూరి వెంకటేశ్వరరావు, పెయ్యాలరాజ్ కుమార్, యర్రం శేట్టి రామచంద్రరావు,ఎంపీటీసీ సభ్యురాలు వంగ గిరిజ, పిని పే జయరాజు, చీకట్ల కిషోర్, అడబాల మాధవ, వైసిపి నాయకులు కుంచే రమణారావు, నిమ్మకాయల హనుమంతు శ్రీనివాస్,ఉప సర్పంచ్ మోకాశ్రీనివాసరావు, సుంకర బుజ్జి, పోతుమూడి కొండబాబు,వార్డు సభ్యులు చీకట్ల రెడ్డి నాయుడు, ధోని పాటీ రామకృష్ణ, వైసిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి పేరు వింటే గుర్తొచ్చేది చెప్పాడంటే చేస్తాడంతే

◆ చంద్రబాబు నాయుడు పేరు వింటే గుర్తొచ్చేది మోసం, దగా...

◆ వైసిపి నేత మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

అనంతపురం మార్చి 12 నవభూమి :వైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో చేపట్టిన "యువత పోరు" కార్యక్రమంలోవైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు.ముందుగా జిల్లా పరిషత్ దగ్గర ఉన్న వైయస్సార్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వైయస్సార్సీపి శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాంబశివా రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎలక్షన్స్ మేనిఫెస్టోలో విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసింది.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా , నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో విఫలమైందన్నారు.రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసి హామీల నెరవేర్చకుండా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని చంద్ర బాబు కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు.ప్రజల పక్షాన ప్రశ్నిస్తే పరిపాలన పక్కన పెట్టి అరెస్టులు చేస్తారు.. విద్యార్థుల సమస్యలను గాలికి వదిలిపెట్టిన కూటమి ప్రభుత్వం.కొత్తగా పిల్లలకు యూనిఫామ్ మారుస్తున్నారు. వాటి మీద పెట్టిన దృష్టి నాడు- నేడు పనులు మీద ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు.మీరు పథకాల పేర్లు మార్చినంత మాత్రాన జగనన్న చేసిన మంచిని ప్రజల గుండెల్లో నుంచి తీసివేయలేరు.జగనన్న గత ఐదు సంవత్సరాలలో ఫీజు రీయంబర్స్మెంట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్యాలెండర్ ప్రకటించి నెరవేర్చిన ఘనత కేవలం జగనన్నకు మాత్రమే దక్కుతుంది.ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర సచివాలయాల్లో 1,25,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగనన్న మాత్రమే.విద్యార్థులకు, నిరుద్యోగ, యువతీ యువకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

అసంపూర్తిగా నిలిచి పోయిన గృహనిర్మాణాలు పూర్తి

అమలాపురం మార్చి 12: (. నవభూమి ప్రతినిధి.) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన గృహ నిర్మాణాలను పూర్తి చేయు నిమిత్తం 10,767 మంది లబ్ధిదారులకు రూ 6 కోట్ల,53 లక్షలు అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ప్రకటించిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల మేరకు ఆన్లైన్ సర్వే ప్రక్రియపై లబ్ధిదారులకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం అందించడం జరుగు తుందని తెలిపారు షెడ్యూల్ కులాల వారికి వెనుకబడిన తరగతుల వారికి రూ.50 వేలు, గిరిజన తెగల వారికి రూ.75 వేలు చొప్పున ఆర్థిక సహాయం అంది స్తారన్నారు స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ ఇల్లు ఏర్పర చాలనే ధృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మా ణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందు లో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 లో ఇల్లు మంజూరై, ఇంకనూ వివిధ కారణాల మూలం గా వివిధ దశలలో నిర్మా ణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించింద న్నారు.యూనిట్ పెట్టుబడి సరిపోలేదని లబ్ధిదారుల విజ్ఞాపనలతో స్పందించిన ప్రభుత్వం అదనపు సహాయాన్ని ప్రకటించినదన్నారు.ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు జివో నెంబర్.9 తేది 10.03.2025 విడుదల చేయడమైనదన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మా ణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి. లు ఎస్సీ వర్గాలకు సంబంధించి జిల్లాలో 10,603 లబ్ధ గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అద నంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు, వీటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్దిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తార న్నారు.తక్షణమే అవసర మైన చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎంవి నరసింహారావును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరిత గతిని నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రదించాలన్నారు. లబ్దిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కుల ధ్రువీకరణ లేని లబ్ధి దారులకు గ్రామ వార్డు సచివాలయం ద్వారా కుల ధ్రువీకరణ జారీకి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి ఎంవి నరసింహారావు డి ఎల్ డి వో రాజేశ్వరరావు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ డిఈలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

అమలాపురం మార్చి 12.. నవభూమి. :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినొత్సవం వేడుకలు అంబేద్కర్ కోన సీమజిల్లాలో బుధవారము ఘనంగా నిర్వహించారు. అమలాపురం లో హైస్కూలు సెంటర్ లో పార్టీ పతాకాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ అవిష్కరించారు. అనంతరం వై యస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పులమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి నాగేంద్రమణి కుడుపూడి సూర్యనారాయణ రావు చిర్ల జగ్గిరెడ్డి పొన్నాడ సతీష్ చెల్లుబోయిన శ్రీనివాసరావు కుడుపూడి భరత్ పినిపే శ్రీ కాంత్ మట్టపర్తి నాగేంద్ర వంటెద్దు వెంకన్నాయుడు గొవ్వాల రాజేష్ కేతా భానుతేజ తదితరులు పాల్గొన్నారు. ఉప్పలగుప్తం లో మండల ప్రభుత్వ కార్యాలయాల వద్ద పార్టీ జెండా ను జడ్ పిటిసి గెడ్డం సంపదరావు అవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వంగా గిరిజా కుమారి మండల సర్పంచులు సమైఖ్య అధ్యక్షులు కడిమి చిన్నవరాజు సీనియర్ వైసిపి నాయకులు కుంచే వెంకట రమణ జున్నూరి వెంకటేశ్వరరావు పినిపే జయరాజు చీకట్ల కిషోర్ బద్రి బాబ్జి చిక్కం బాలయ్య కుంచే చిన్న దంగేటి దొరబాబు పేయ్యల రాజు కుమార్ శీలం స్సురిబాబు ఓగ్గురి విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీలను తక్షణమే అమలు చేయాలి

పెద్దకడబూరు మార్చ్ 12 (నవభూమి) :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు.అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్-6 పథకాలను అమలు చేయాలని అన్నారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేశ్,మండల కన్వీనర్ తిక్కన్న,మండల కమిటీ సభ్యులు దేవదాసు,శ్రీనివాసులుఈరన్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎన్నికల ముందు సామాన్య ప్రజలకు ఇచ్చిన సూపర్-6 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలతోపాటు సిపిఎం నాయకులు కూడా రోడ్లపైకి వచ్చి ధర్నా నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యాలను పూర్తి చేయాల్సిందే

శ్రీకాకుళం-నవభూమి ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి అభివృద్ధి లక్ష్యాలను పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జేసీ ఫర్మాన్ అహ్మద్ఖాన్‌తో కలిసి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, గ్రామ సచివాలయం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, గృహ నిర్మాణం, పారిశుద్ధ్యం, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు వంటి అంశాలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 'పల్లె పండుగ పనులను త్వరగా పూర్తి చేయాలి. ఉపాధిహామీ పథకం కింద వేతనదారులకు పని దినాలను పెంచాలి. గృహ నిర్మాణాల పురోగతిని వేగవంతం చేయాలి. కాలువలు, చెత్త కుప్పల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలి. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపరచాలి. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి. పీజీఆర్ఎస్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్మాణం పూర్తి చేయని 200 పంచాయతీలు వివరణ ఇవ్వాల'ని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులు, రీసర్వే-ఫిర్యాదులు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, ల్యాండ్ బ్యాంకు, కోర్టు కేసులు, వక్ఫ్ ఆస్తుల సర్వే వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటి నుంచి పని, పి-4 సర్వే, ఎంఎస్ఎమ్ఈ సర్వే తదితర అంశాలపై ఆయా అధికారులు సమగ్ర వివరాలు అందించాలని స్పష్టం చేశారు.

మా గ్రామం ముంపులో లేదా..? భీమవరం గ్రామస్తుల సూటి ప్రశ్న...?

చింతూరు నవభూమి న్యూస్ :-సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా కొనసాగిస్తున్న యాత్రకు భీమవరం గ్రామస్తులు తమ గోడు చెప్పుకొచ్చారు. 2022 గోదావరి కి గ్రామంలోని ప్రతి ఇల్లు మునిగిందని అయినా తమ గ్రామాన్ని ప్రభుత్వం మరియు అధికారులు ఆర్ అండ్ ఆర్ గ్రామంగా గుర్తించడంలేదని అన్నారు. భీమవరం గ్రామాన్ని కూడా 41 కాంటూరు లో కలపాలని విజ్ఞప్తి చేసారు. అలాగే ప్రజా చైతన్య యాత్ర పర్యటించిన ప్రతి గ్రామంలోని నిర్వాసితులు తమ గ్రామాలను 41కాంటూరు లో కలిపి అందరికి న్యాయం చేయాలని యాత్ర దృష్టికి తీసుకొచ్చారు. అయ్యవారిగూడెంలో ముంపుకి గిరి అవుతున్న భూములకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు,సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, పంకు సత్తిబాబు, పొడియం శ్రీరాంమూర్తి, కే. సత్తిబాబు, సర్పంచ్ బొగ్గా వెంకమ్మ,తాళ్లూరి శ్రీనివాసరావు,మడెం బాబు,సుమన్, దేవి, కుమారి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువత పోరుబాట కార్యక్రమం

దెందులూరు మార్చి 12 నవభూమి :ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి,మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ పై కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయం చేస్తుందంటూ ఆరోపణ చేస్తూ ఏలూరు జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "యువత పోరు" ర్యాలీలో భాగంగా ఏలూరు ఫైర్ స్టేషన్ వై ఎస్ ఆర్ విగ్రహంనుండి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు ,ఏలూరు పార్లమెంటు ఇన్చార్జి కారుమూరి సునీల్, ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని ,ఏలూరు అసెంబ్లీ ఇన్చార్జి జయప్రకాష్ ,నూజివీడు మాజీ శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు చింతలపూడి ఇన్చార్జి విజయరాజు ,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయబాబు తోపాటు దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున దెందులూరు మండల వైసీపీ అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న చెరువులను ధ్వంసం చేయాలి: కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం. మార్చి 10.(నవభూమి ప్రతినిధి) నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 438 ఆక్వా చేపల చెరువులను త్వరత గతిన ధ్వంసం చేయాలని అధికారులకు కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు అమలాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆయన అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు ఇప్పటివరకు జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 84 చెరువులను ధ్వంసం చేయటం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు అందరూ కట్టుబడి ఉండాలి

సర్పంచ్ పాల్ దినకర్

కౌతాళం, మార్చి12(నవభూమి): పరిసరాల పరిశుభ్రతకు అందరూ కట్టుబడి ఉండాలని సర్పంచ్ పాల్ దినకర్ పేర్కొన్నారు. కౌతాళం గ్రామంలో ఆదోని డివిజనల్ పంచాయతీ అధికారి నూర్జహాన్ వారి ఆదేశాల మేరకు సర్పంచ్ పాల్ దినకర్ ఆధ్వరంలో పంచాయతీ ఈవోపిఆర్డి యోగేశ్వర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బి.శివప్ప వారి సమక్షంలో బుధవారం స్వచ్ఛతా పనులు చేపట్టారు. గ్రామంలోని ఎమ్మార్వో ఆఫీసు, బీఎస్ఎన్ఎల్ ఏరియా, ఆశ్రమం దగ్గర, బాపురం మెయిన్ రోడ్డు లో రోడ్డు పై ఉన్న కుప్పలను మట్టిని ట్రాక్టర్ బ్లేడ్ తో తొలగించి రోడ్డున శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే సమాచారం అందించాలన్నారు.

యువత పోరు విజయవంతం

◆ తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు కలెక్టరేట్ వద్ద సీఎం డౌన్ డౌన్ నినాదాలు

అనంత పురం మార్చి 12 నవభూమి :శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజలు కదం తొక్కారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి.. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ముట్టడించారు. పుట్టపర్తిలోని గణేశ్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు కిలోమీటరు మేర జనాలు కిక్కిరిశారు. సుమారు 600 పైగా వాహనాల్లో పలు ప్రాంతాల నుంచి తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ అభిమానులతో పుట్టపర్తి నిండిపోయింది. ర్యాలీ సాగినది అర కిలోమీటరు దూరమే అయినా.. గంట పాటు సాగింది. కలెక్టర్ కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించి ర్యాలీని అడ్డుకున్నారు. ప్రముఖులు మాత్రమే వెళ్లాలని సూచించడంతో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషా శ్రీ,చరణ్ ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తో పాటు పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం వైసిపి సమన్వయకర్త కురుబ దీపిక, కదిరి ఇంచార్జ్, మడకశిర వైసిపి ఇంచార్జ్ ఈరలకప్ప మాజీ ఎమ్మెల్యే చాంద్ బాషా తో కలిసి జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజలు తిరగబడే రోజులొచ్చాయి.....రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఫలితంగా ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. అంతేకాకుండా యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా కూటమి సర్కారు నెరవేర్చలేదని చెప్పారు. ఇంటికో ఉద్యోగం పథకాన్ని విస్మరించారు.. నిరుద్యోగ భృతి అటకెక్కించారని విమర్శించారు. అంతేకాకుండా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని సర్కారు ఆలోచించడం సరికాదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, వసతి దీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను విస్మరించింది. ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా ఇంటికో ఉద్యోగం ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదు. అయితే ఇప్పటికే నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని మంత్రి నారా లోకేశ్ అబద్దపు మాటలు మాట్లాడటం హాస్యాస్పదం. పథకాలు అమలు చేయకుండా.. అబద్ధాలు చెబుతూ పబ్బం గడిపితే ప్రజలే తిరగబడుతారు. బెల్టు షాపుల ద్వారా టీడీపీ కార్యకర్తలు దొడ్డిదారిన ఉపాధి పొందేందుకు ప్రోత్సహిస్తుండటం బాధాకరం. అంతేకాకుండా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని.. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం కోసం రూ.వేల కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉషశ్రీచరణ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, సమన్వయకర్త టీఎస్ దీపిక, బీఎస్ మక్బుల్, ఈరలక్కప్ప, విద్యార్థులు, విద్యార్థులు తల్లితండ్రులు, నిర్యోధ్యోగి యువత,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

◆ అసెంబ్లీలో ఎమ్మెల్యే దగ్గుపాటికి మంత్రి నారాయణ హామీ ◆ పలు అంశాల పై సుదీర్ఘంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ అమరావతి, పట్టణాభివృద్ధికి నిధులు కేటాయించడంపై హర్షం

అనంతపురం, మార్చి 12 : నవభూమి :ఈ బడ్జెట్ లోనే అనంతపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన అసెంబ్లీలో పలు అంశాల మీద సుదీర్ఘంగా మాట్లాడారు. ముందుగా తుగ్లక్ చర్యలతో అధ్వాన్నంగా మారిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్నారు. తుగ్లక్ చెత్త పన్ను రద్దు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణాభివృద్ధికి 13వేల కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి మున్సిపాలిటి అభివృద్ధికి 5కోట్లు ఇవ్వడం వలన పట్టణాల్లో చాలా వరకు సమస్యలు తీరుతాయన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు నేరుగా మున్సిపాల్టీకి అందడం చాలా మంచి పరిణామం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 2వందల అన్న క్యాంటీన్లు ప్రారంభించారని.. మరో 2వందల క్యాంటీన్లు త్వరలోనే ప్రారంభించడం వలన ఎంతో మంది ఆకలి తీరుతుందన్నారు. అమరావతికి గతంలో ఎప్పుడు లేని విధంగా భారీగా నిధులు వచ్చాయని.. సుమారు 15వేలు కోట్ల నిధులు వచ్చాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనతేనన్నారు. గతంలో పట్టణ ప్రజలపై చాలా రూపాల్లో భారం మోపారన్నారు. చెత్త, మురుగు, మంటినీటిపై కూడా పన్నులు వేసి సుమారు 10వేల కోట్లు వసూళ్లు చేశారన్నారు. అమృత్-1, అమృత్-2, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ బ్యాంక్ ద్వారా నిధులు తీసుకొచ్చి.. దానిని పక్కదారి పట్టించారని విమర్శలు చేశారు. మరోవైపు అనంతపురం నగరంలో సమస్యల మీద కూడా దగ్గుపాటి ప్రస్తావించారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తాను మీ ఇంటికి-మీఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా కాలనీల్లోకి వెళ్తుంటే ఎక్కడ చూసినా డ్రైనేజీ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. దీనికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారానే పరిష్కారం లభిస్తుందన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డీపీఆర్ కూడా సిద్ధం చేసినట్టు చెప్పారు. ఈ బడ్జెట్లోనే నిధులు కేటాయించి..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలో 3.20లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్యూరిఫై చేస్తామంటూ భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. దీనిపై విచారణ జరిపి.. డబ్బు రికవరీ చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అడిగిన వాటిపై మంత్రి నారాయణ స్పందిస్తూ కచ్చితంగా ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించి..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

చంద్రబాబు పవన్ కల్యాణ్ బాబులు రోడ్లు వేయండి

మోకాళ్ళపై నిల్చొని గిరిజనుల నిరసన

మాడుగుల మార్చి 12 నవభూమి :మాడుగుల : మండలం లోని శంకరం పంచాయతీ లోని తాడివలస , గోప్పూరు , రాయిపాలెం , రాజంపేట , వెలగలపాడు , కోత్తవలస , మామిడిపాలెం గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస తాడివలస, ఉరక గెడ్డ లపై రెండు బ్రిడ్జిలు నిర్మించాలని ఏడు గ్రామాలకు చెందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు మహిళలు మొకాళ్ళ పై నిలబడి చంద్రబాబు మా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించండి పవన్ కల్యాణ్ బాబు మా గిరిజన గ్రామానికి రోడ్లు సౌకర్యం కల్పించండి అంటూ పెద్ద ఎత్తున అందోళన చేసి నిరసన చేపట్టారు. వీరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న , మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి , కె భవాని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9 కోట్ల ముప్పై లక్షల రూపాయల తో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు నమ్మబలికి ఎన్నికల అయ్యి తోమ్మి నెలలు అవుతున్న కనీసం పట్టించుకో లేదన్నారు. వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిని స్త్రీలను బాలింతలను డోలిలుకట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు. పిల్లలు స్కూలుకు వెళ్ళాలన్నా , ముసలి వారు ఆసుపత్రికి వెళ్ళాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గోట్టివాడ నుండి కోత్తవలస వెలగల పాడు గోప్పురు తాడి వలస మీదుగా రాయి పాలెం రాజంపేట మీదుగా క్రిష్ణంపాలెం తారు రోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఒక్క గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం నెరవేర లేదన్నరు. కూటమి ప్రభుత్వ లోని , ఎమ్మెల్యే ఎంపీ లు స్థానికులు కాకపోవడం ఇక్కడ గిరిజనులు సమస్యలు తెలియక పోవడం అవగాహన లేకపోవడం వల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించకపోతే పోరాటం ఉద్రుతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సోమల నరసింహారావు , జన్ని చిన్నారావు , సోలం సన్యాసమ్మ , సోలం మంగ , గురువుల కృష్ణమూర్తి , సాగరి ఈశ్వరరావు అధిక సంఖ్య లో గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

డోలోత్సవం చూతమురారండి

గార-నవభూమి :జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. గార మండలం శ్రీకూర్మంలో బుధవారం నుంచి డోలోత్సవాలు ప్రారంభం కానున్నాయి. మూడురోజులపాటు ఈ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. తొలిరోజు బుధవారం కామదహనోత్సవంతో వేడుకలు ప్రారంభమవుతాయి. గురువారం స్వామి ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై ఉంచి మేళతాళాలతో తిరువీధి నిర్వహిస్తారు. అనంతరం గ్రామసమీపంలో కామదహన మండపం వద్ద అశేష భక్తజనుల మధ్య అర్చకస్వాములు కామదహనోత్సవాన్ని నిర్వహిస్తారు. ఎండిన కొబ్బరికొమ్మను నిలబెట్టి దానికి పూజలు చేసిన అనంతరం హోమం నిర్వహించి.. ఆ కొబ్బరికొమ్మకు నిప్పంటిస్తారు. శ్రీమహావిష్ణువు తన కోర్కెలు దహింపజేసుకోవడానికి గుర్తుగా ఈ కామదహనోత్సవాన్ని నిర్వహిస్తారు. 14న డోలోత్సవంలో భాగంగా శ్రీదేవి, భూదేవి, గోవిందరాజు స్వామి ఉత్సవమూర్తులకు తిరువీధి నిర్వహిస్తారు. అనంతరం వాటిని డోలో మండపంలోని ఊయలలో ఉంచుతారు. అక్కడ స్వామిని ఉత్తరాభిముఖంగా భక్తులు దర్శిస్తారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలైన విజయనగరం పూసపాటి గజపతుల గోత్రనామాలతో స్వామి బుక్కా భర్గుండతో పూజలు చేస్తారు. ఈ డోలోత్సవాలను తిలకించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఒడిశా నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలిరానున్నారు.

పదో తరగతి విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్ పంపిణీ !

విద్యార్థులు ఉత్తమ ఫలితాలకై కృషి చేయాలి : డిప్యూటీ డీఈఓ వెంకటరమణారెడ్డి



ఎమ్మిగనూరు మార్చి 12 (నవభూమి) :ఇంటిగ్రేడ్ హాస్టల్ పదవ తరగతి విద్యార్థులకు విలేఖరి విశ్వనాథ్ ఉచితంగా పెన్నులు,రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డీఈఓ వెంకటరమణారెడ్డి,మండల విద్యాధికారి రఘునాథ్ పాల్గొన్నారు. నందవరం మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆయన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు తన వంతు సహాయంగా పెన్ను,పాడ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు భయం వీడి ఇష్టంతో చదవాలని తెలిపారు. మండల విద్యాధికారి రఘునాథ్ మాట్లాడారు. విద్యార్థులకు మంచి మనసుతో సహాయం చేసినందుకు విశ్వనాత్ ను అభినందించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలకై కృషి చేయాలని డిప్యూటీ డీఈఓ వెంకటరమణారెడ్డి తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ ఫలితాలను సాధించడానికి వసతి గృహాలు వరం లాంటివని తెలిపారు. గతంలో వసతి గృహాలలో సరైన సదుపాయాలు ఉండేవి కాదని,ఇప్పుడు ప్రభుత్వం పేద పిల్లల విద్యాభివృద్ధి కొరకు కోట్ల రూపాయలను ఖర్చు చేసి,సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యనందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న మంచి సదుపాయాలను విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఇక్కడ చదువుకోవడానికి కావలసినంత సమయం దొరుకుతోందని తెలిపారు. సమయాన్ని వృధా చేసుకోకుండా జీవితంలో ఉన్నత స్థాయిని చేరుకోవడానికి కష్టపడి చదివలని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి హాస్టల్ కు పేరు సాధించి పెట్టాలని వార్డెన్ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరుకుంద,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

మాడుగుల మార్చి 12 నవభూమి :మాడుగుల : మండలం లోని కింతలి వల్లాపురం గ్రామంలో శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి శ్రీ సాయి ద్వారక మాయి భజన బృందం వారు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యం లో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించి , ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి గ్రామ ప్రజలు , చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కుక్కల సంతాన ఉత్పత్తి నిరోధించేదుకు చర్యలు

బాపట్ల-నవభూమి :బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము కమిషనర్ గారి ఛాంబర్ నందు ఈరోజు ఉదయం స్నే యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారు మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ని కలిసారు. వీధి కుక్కల సంతాన ఉత్పత్తి నిరోధించే దానికి తీసుకోవలసిన చర్యలను గురించి కమిషనర్ గారితో చర్చించారు. రెండు మూడు రోజులలో ఈ యొక్క ప్రక్రియను ప్రారంభిస్తామని వారు కమిషనర్ కి తెలిపారు. రాజీవగాంధీ కాలనీ నందు పురపాలక సంఘం వారి ద్వారా ఏర్పాటుచేసిన వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సాలయము నందు ఈ ప్రక్రియను నిర్వహిస్తామని వారు అన్నారు. తద్వారా వీధి కుక్కల బెడద నుండి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు సొసైటీ వైద్యులు పాల్గొన్నారు.

పట్టుబడిన అక్రమ మద్యాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు

కోసిగి మార్చి12 (నవభూమి) కోసిగి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పట్టుబడిన కర్ణాటక అక్రమ మద్యం, ఆంధ్ర అక్రమ మద్యమును బుదవారంనాడు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అదేశాలమేరకు కోసిగి వ్యవసాయ కమిటీ మైదానంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణ రెడ్డి, కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి కోసిగి లోకల్ ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ తో ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు నెల నుండి డిసెంబర్2024 వరకు మొత్తం 85 కేసులు నమోదుకాగా ఇందులో 2442 లీటర్ల టెట్రా ప్యాకెట్ల మద్యం పట్టుబడినట్లు తెలిపారు. ఇందులో కోసిగి ఎక్సైజ్ స్టేషన్1270 లీటర్ల,కౌతాళం నుండి250 లీటర్లు,కోసిగి పోలీస్ స్టేషన్ నుండి892 లీటర్లమద్యం పట్టుబడినట్లు తెలిపారు. వీటివిలువ 12 లక్షల27 వేల రూపాయలు ఉంటుందన్నారు. కర్ణాటక బార్డర్ నుండి అక్రమంగా సరఫరా అవుతున్న అక్రమ మద్యంపై నిఘా ఉంచి పెద్ద ఎత్తున దాడులు నిర్వహించి అక్రమ మద్యం అరికట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోర్టు పనులకు.. లైన్‌క్లియర్

టెక్కలి-నవభూమి : మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు సంబంధించి రోడ్డు, రైల్వే అనుసంధానం ప్రక్రియ కొలిక్కి వచ్చిందని టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. 'పోర్టు రహదారికి సంబంధించి 228 ఎకరాల జిరాయతీకిగాను ఇప్పటికే ఇజ్జువరం, వేములాడవిశ్వనాథపురం, తలగాం, బన్నువాడ గ్రామాలకు చెందిన భూములకు ల్యాండ్ ఎక్విజేషన్ ప్రక్రియ పూర్తయింది. ప్రస్తుతం 18ఎకరాల ల్యాండ్ ఎక్విజేషన్ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. అందులో తొమ్మిది ఎకరాలు దేవాదాయశాఖవి. కస్పానౌపడాకు చెందిన 4.77 ఎకరాలు, రఘునాథపురానికి చెందిన ఎకరా, మోదుగువలసకు చెందిన 53సెంట్లు, రాజపురానికి చెందిన పదిసెంట్లు, పాతనౌపడాకు చెందిన ఎకరా 9సెంట్ల భూమి పెండింగ్‌లో ఉంది. రైల్వే అనుసంధానానికి సంబంధించి 72ఎకరాలకుగాను పోతునాయుడుపేట, యామాలపేట, రాజపురం, కాశీపురం, కోటపాడు, కూర్మనాథపురం గ్రామాలకు చెందిన 251మంది రైతులకు రూ.19కోట్లు చెల్లించాం. కూర్మనా?థపురంలో ముగ్గురు రైతులకు చెందిన ఎకరన్నర భూమికి పరిహారం చెల్లించాల్సి ఉంది. మూలపేట పంచాయతీ విష్ణుచక్రం గ్రామానికి చెందిన 80మంది పీడీఎఫ్‌లకు మొదటివిడత పునరావాస కాలనీలో ఇళ్ల కేటాయింపులకు బీసీ, ఎస్సీల వారీగా 28 క్లస్టర్లు ఏర్పాటు చేశాం. లాటరీ ద్వారా ఎంపికకు సిద్ధం చేశాం. నిర్వాసితుల కాలనీ ప్రాంతంలో 598 పీడీఎఫ్‌లకు సంబంధించి రూ.2.90కోట్లతో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తాం..

పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ఎస్ఐ సతీమణికి ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ చెక్ లు అందజేసిన ఎస్పి జిల్లా ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల-నవభూమి : పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్ఐ ఎమ్.సంపూర్ణ రావు మృతి చెందినారు. వారి సతీమణి మార్తమ్మకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ చెక్ లను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు.బాపట్ల జిల్లా ఏఆర్ విభాగంలో ఎస్ఐ గా విధులు నిర్వహించే ఏఆర్ఎస్ఐ 1626, ఎమ్.సంపూర్ణ రావు 1991 సం.లో కానిస్టేబుల్ గా నియమితులయ్యారు. ది:10.01.2025 న విధులకు వెళుతూ చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 216 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందినారు. వారి సతీమణి మార్తమ్మకు విడో ఫండ్ రూ.50,000/-, ఫ్లాగ్ ఫండ్ రూ. 25,000/- ల చెక్కు లను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు.ఈ సందర్భంగా ఏఆర్ఎస్ఐ సతీమణి, వారి పిల్లలతో ఎస్పీ మాట్లాడారు. వారి పిల్లల చదువుల గురించి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మనం అందరం ఒక పోలీసు కుటుంబమని ఏదైనా సమస్య వచ్చిన, ఏ సహాయం కావాలన్నా తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. వాటిపై తక్షణం స్పందించి ఆ సమస్య పరిష్కరానికి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, బి సెక్షన్ సూపర్డెంట్ కే రాధిక ఇతర అధికారులు ఉన్నారు.

కోసిగి బాలుర హైస్కూల్లో ఘనంగా సరస్వతి పూజ మహోత్సవం

కోసిగి.మార్చి 12 (నవభూమి):మండల కేంద్రమైన కోసిగిలోని బాలుర హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహమ్మద్ ఆధ్వర్యంలో 10 తరగతి విద్యార్థులు బుదవారం నాడు సరస్వతి పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్లో వెలసిన సరస్వతి దేవి విగ్రహానికి వేదమంత్రోర్చనల మధ్య ప్రత్యేక పూజలు చేశారు.ఈ నెల 17 నుండి జరుగబోవు 10 తరగతి పరీక్షల్లో అందరూ ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల కు,గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చేటట్లు దీవించాలని సరస్వతి దేవిని కోరుకున్నట్లు పలువురు విద్యార్థులు తెలిపారు.మంచి అలంకరణ దుస్తులతో పూజలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు.అనంతరం ఉపాధ్యాయుల ను సన్మానించి వారితో గ్రూప్ ఫోటో దిగారు.ఇందులో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

జంపాపురంలో ఘనంగా శ్రీ సుంకులమ్మ దేవర పండుగ మహోత్సవ వేడుకలు

కోసిగి.మార్చి12 (నవభూమి) కోసిగి మండలం పరిధిలోని జంపాపురం గ్రామంలో బుదవారం నాడు శ్రీ సుంకులమ్మ దేవర పండుగ మహోత్సవ వేడుకలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.మంగళవారం నాడు అర్ధ రాత్రి నుండి మొదలైన దేవర పండుగ మహోత్సవ వేడుకల్లో అమ్మా వారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించుకున్నారు. బుదవారం నాడు పూర్ణ కుంబాలతో ఉరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి గ్రామ ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు.దేవర పండుగ వేడుకల్లో టీడీపీ నాయకులు, వైసీపీ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి గ్రామం, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా దేవర పండుగ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో పరిశుభ్రత పనులు

పెద్దకడబూరు-నవభూమి: పెద్దకడబూరులోని ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో జేసీపీ ద్వారా అపరిశుభ్రతను తొల గించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రంగన్న మాట్లాడుతూ.. ఆదర్శ పాఠశాల ఆవరణలో ముళ్ల కంపలను తొలగించి, ఇంకుడు గుంతలు తీయించినట్లు తెలిపారు. అలాగే క్రీడా మైదానంలో వివిధ రకాల ఆటలకు సంబంధించిన కోర్టును వేయించినట్లు పేర్కొన్నారు.పాఠశాలలో ఉన్నతమైన చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సరైన సమయంలో విద్యార్థులకు విద్యాబోధన అందించి మంచి మార్కులు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని అలాగే ఈసారి తప్పకుండా పర్సంటేజ్ తీసుకొస్తామని అన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య

- ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్ ఏర్పాటు
- రైతులకు యంత్ర పరికరాలు అందించండి
- మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ
- ప్రాణాలు నిలిపే సంజీవని సీఎంఆర్ఎఫ్
- రూ.3కోట్ల26 లక్షలసీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించాం
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్కూరు, మార్చి 12 (నవ భూమి) ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దీనిలో భాగంగానే ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు మొదటి ఎంపిక ప్రభుత్వ విద్యాసంస్థలే కావాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ, అగ్రికల్చర్, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లు కోసం సిఫార్సు లేఖలు అవసరమయ్యే పరిస్థితిని తీసుకొస్తామని మంత్రి లోకేష్ ప్రకటించారంటే పాఠశాలలను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారో అర్థం చేసుకోవాల్సిన ఉందన్నారు. ఒకటి నుంచి 5వ తరగతి వరకు ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి గ్రామంలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు అర్థమయ్యేలా ప్రభుత్వ విధానాన్ని తెలియజేయాలన్నారు. ప్రపంచం మొత్తం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ ను సందర్శించేలా పాఠశాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.రైతులకు యంత్ర పరికరాలు అందించండి రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల ఉన్నతి కోసం అనుక్షణం పనిచేస్తుందన్నారు. రైతులు సాంకేతిక ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీపై ఆధునిక యంత్ర పరికరాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న యంత్ర పరికరాలను పథకాలను రైతాంగానికి వివరించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రతి పొలం గట్టు వద్దకు వెళ్లి పంటలను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు అందించాలన్నారు.ఆర్థికంగా ఎదిగేలా భరోసా పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలకు రూపకల్పన చేసిందన్నారు. ప్రతి ఒక్కరిని లక్ష అధికారులు చేయడమే లక్ష్యంగా చంద్రబాబు విజన్ తో పనిచేస్తున్నారన్నారు. ఏడు నెలల కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసి పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పేదల స్వశక్తిపై ఎదిగేందుకు వారికి అండగా నిలిచేందుకు 50 వేల సబ్సిడీతో వివిధ పథకాలను అమలు చేశామన్నారు దీనిలో భాగంగా 14 లక్షల రుణాలను అందించినట్లు పేర్కొన్నారు. అవసరాలకు అనుగుణంగా వారి పరిజ్ఞానం మేరకు అనేక వడ్డీ లేని సబ్సిడీ రుణాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మహిళలకు టైలరింగ్ శిక్షణతో ఉపాధి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఎమ్మెల్యే ఏలూరి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో టైలరింగ్ ప్రత్యేకంగా శిక్షణ కేంద్రాలను గుర్తించాలన్నారు. అవసరమైన వారందరికీ శిక్షణ ఇచ్చేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. అత్యధిక మంది మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. మహిళల స్వశక్తిపై ఎదిగేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణా అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తామన్నారు. ఎంపీడీవోలు శ్రీనివాసరావు ప్రద్యుమ్న, శ్రీనివాస్, శ్రీనివాసమూర్తి,కృష్ణ లు పాల్గొన్నారు. పేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్పర్చూరు నియోజకవర్గంలో అనారోగ్యంతో కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని వేలాదిమందికి సీఎంఆర్ఎఫ్ భరోసాగా నిలిచిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 271 మందికి మూడు కోట్ల 23 లక్షలు అందజేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఈరోజు 26 మందికి 26 లక్షల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక కుటుంబాలకు సీఎంఆర్ ఎఫ్ ఆసరాగా అండగా నిలిచిందన్నారు. పేదలకు వైద్యం అందించే ప్రాణాలు నిలిపే సంజీవినిగా సీఎంఆర్ఎఫ్ పనిచేసిందన్నారు.సమస్యలు వింటూ... పరిష్కారం చూపుతూ...ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు వారి సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. పలువురు ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువచ్చారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చొరవ చూపారు.

యువత పోరులో కదం తొక్కిన యువత

- బాపట్లలో భారీ ర్యాలీ చేపట్టిన వైసీపీ క్యాడర్
- విద్యా వ్యవస్థ నిర్వీర్యం అంటూ నినాదాలు
- కలెక్టరేట్ వద్ద నేతలకు పోలీసుల మధ్య తోపులాట
- భారీకేడ్లు దాటుకుని వెళ్లిన వైసీపీ నేతలు
- విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్,ఉపకారవేతనాలు విడుదల చేయాలని డిమాండ్



బాపట్ల - నవభూమి: మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమైయ్యారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున తెలిపారు. వైసీపీ పిలుపు మేరకు బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగిన యువత పోరులో పార్టీ క్యాడర్ ఉత్సాహంగా

పాల్గొన్నారు. ఫీజులు చెల్లించాలి..నిరుద్యోగ భృతి ఇవ్వాలి.. ఉద్యోగలు కల్పించాలంటూ నినాదాలు చేశారు. స్థానిక రథంబజార్ సెంటర్ నుంచి బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి,చీరాల వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు,వేమూరు వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు,రేపల్లె వైసీపీ ఇన్చార్జి ఇవూరి గణేష్,పర్చూరు వైసీపీ ఇన్చార్జి గాదె మధుసుదన్ రెడ్డి,అద్దంకి వైసీపీ ఇన్చార్జి హానిమి రెడ్డి పార్టీ క్యాడర్ యువతతో కలిసి బాపట్ల కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. కలెక్టరేట్ వద్ద పోలీసులు అనుమతి లేదంటూ భారీకేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. దీంతో వైసీపీ నేతలు పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఎట్టికేలకు భారీకేడ్లు నెట్టుకుని నేతలు క్యాడర్ కలెక్టరేట్‌కు చేరుకుని ప్రాంగణంలో కూర్చుని నినదించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి అర్జీ అందజేశారు. మీడియాతో డాక్టర్ మేరుగ నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల కాలం అయినప్పటికీ విద్యార్థుల మంచి గురించి ఆలోచన చేసే నాయకుడే లేకపోవడం దురదృష్ట కరమన్నారు.స్వయానా ముఖ్యమంత్రి కుమారుడే ఆ శాఖకు మంత్రిగా ఉన్నప్పటికీ విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతుందన్నారు. ఎంతోకాలంగా పెండిరగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్నాయన్నారు.విద్యాదీవెన,వసతిదీవెన లాంటి పథకాలను ప్రభుత్వం తుంగలోకి తొక్కి వారి జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వ్యవస్థను గాలికి వదిలేశారన్నారు.విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేసేందుకు తగిన స్థాయిలో రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని మరిచారన్నారు.ఉద్యోగం ఇవ్వలేక పోతే నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని ఇచ్చిన హామీని గాలికి వదిలేసారన్నారు.రాష్ట్రానికి గత ముఖ్యమంత్రి జగన్ 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే,వాటిలో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తయి నడుస్తుండగా,నిర్మాణంలో ఉన్న మిగిలిన 12 మెడికల్ కాలేజీలు తమకు వద్దని కేంద్రానికి లేఖ రాసిన ఘనుడు చంద్రబాబు నాయుడు అని ఎద్దేవా చేశారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు. చంద్రబాబు నాయుడుకు ఎన్నికలకు ముందు,ఎన్నికల తర్వాత మాటలు మార్చటం వెన్నతో పెట్టిన విద్య అన్నారు.చంద్రబాబు నాయుడు మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభంలో ఆవిష్కరించిన శిల ఫలకాలు తొలగించడం అత్యంత దారుణమైన హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి పేర్కొన్నారు.ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు.తొలుత బుధవారం ఆయన పట్టణంలోని వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు,పార్టీ నాయకులు కార్యకర్తలుతో వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు జోగి రాజా,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆట్ల ప్రసాద్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎల్లావుల సోహిత్,మార్పు రత్నం,వడ్డిముక్కల డేవిడ్,చెల్లా రామయ్య,అడ్డె చందు,కటికల యెహోషువ, కోక్కిలిగడ్డ చెంచయ్య,తన్నీరు అంకమ్మరావు,బాపట్ల మండల వైసీపీ అధ్యక్షులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీలను తక్షణమే అమలు చేయాలి

పెద్దకడబూరు మార్చ్ 12 (నవభూమి) :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు.అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్-6 పథకాలను అమలు చేయాలని అన్నారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేశ్,మండల కన్వీనర్ తిక్కన్న,మండల కమిటీ సభ్యులు దేవదాసు,శ్రీనివాసులు.ఈరన్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎన్నికల ముందు సామాన్య ప్రజలకు ఇచ్చిన సూపర్-6 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలతోపాటు సిపిఎం నాయకులు కూడా రోడ్లపైకి వచ్చి ధర్నాల నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మేసుకున్నామోచ్!

టెక్కలి-నవభూమి: టెక్కలిలోని శ్యామసుందరాపురం రెవెన్యూ పరిధి జగతిమెట్ట జగనన్న ఇళ్ల కాలనీ 287, 288 సర్వే నెంబర్లలో రోజురోజుకీ అక్రమాలు బయటపడుతున్నాయి. అక్రమాలకు పాల్పడిన వారిలో కొంతమంది రెవెన్యూ సిబ్బంది ఉండడం విస్మయం గొల్పుతోంది. వైసీపీ హయాంలో రెవెన్యూ సిబ్బంది చేతివాటం ప్రదర్శించి.. ఫోర్జరీ సంతకాలతో, పాత తేదీలతో ఇళ్ల పట్టాలు విక్రయించారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో టెక్కలిలో పనిచేసిన వీఆర్‌వోలు, ఆర్ఐలు, డీటీ, తహసీల్దార్ల పాత్రపై విమర్శలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.. జగతిమెట్ట ఇళ్ల కాలనీలో అక్రమాలు వెలికితీయాలని ఆర్డీవో ఎం.కృష్ణమూర్తికి ఆదేశించారు. ఈ మేరకు ఇటీవల ఆర్డీవో ఇతర మండలాల నుంచి రెవెన్యూ సిబ్బందిని పిలిపించి విచారణ చేయించారు. అప్పట్లో జగతిమెట్ట కాలనీలో పట్టాలు పొందిన లబ్ధిదారులు ఎవరు, పట్టాలు తీసుకున్న వారే ఉన్నారా?, వేరెవరు ఉన్నారా? అని ఆరా తీయగా సగం అక్రమాలు బయటపడ్డాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగతిమెట్ట లేఅవుట్‌లో 332 మందికి పట్టాలు జారీచేస్తే.. రెవెన్యూ సిబ్బంది పరిశీలనలో 55 మంది మాత్రమే పట్టాలు పొందిన లబ్ధిదారులు అక్కడ ఉన్నారు. మిగిలిన 277మంది లబ్ధిదారుల జాడ కనిపించలేదు. దీంతో రెవెన్యూ అధికారులు అక్కడ పట్టాలు పొందిన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే తహసీల్దార్, సబ్‌కలెక్టర్ కార్యాలయాలకు హాజరు కావాలని వారం రోజులు గడువు సైతం ఇచ్చారు. కనీసం 50 మంది లబ్ధిదారులైనా దర్యాప్తు అధికారుల వద్దకు హాజరుకాలేదు. దీంతో రెవెన్యూ అధికారులకు మరింత అనుమానాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఆర్డీవో మరింత లోతుగా దర్యాప్తు చేశారు. గతంలో పనిచేసిన వీఆర్వోలు, ఇతర రెవెన్యూ సిబ్బందిని సబ్‌కలెక్టర్ కార్యాలయానికి పిలిపించి విచారణ చేశారు. ఇళ్లకాలనీలో అక్రమాలపై ఆరా తీశారు. ఈ క్రమంలో కొంతమంది రెవెన్యూ సిబ్బంది తప్పులు బయటపడ్డాయి. రెవెన్యూ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి.. పట్టాలను అనర్హులకు విక్రయించినట్టు తేలింది. దీంతో అక్రమాలకు పాల్పడిన వారిపై వేటుకు రంగం సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా అప్పట్లో తహసీల్దార్ కార్యాలయంలో పట్టాలు ఇచ్చిన జాబితాలు సైతం కనిపించని పరిస్థితి నెలకొంది.

పరారైన చిట్ వ్యాపారి ఆస్తుల జప్తు

నరసన్నపేట-నవభూమి : నాలుగేళ్ల కిందట నరసన్నపేటలో సుమారు రూ.ఆరుకోట్లు టోకరా పెట్టి.. పరారీ అయిన చిట్‌ఫండ్ వ్యాపారి కోరాడ గణేశ్వరరావు అలియాస్ గణేష్ చరాస్తులను జప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక కలివరపుపేటకు చెందిన కోరాడ గణేశ్వరరావు పట్టణంలో లక్ష్మీ గణేష్ చిట్స్ పేరుతో 17 ఏళ్లుగా వడ్డీ వ్యాపారం నిర్వహించేవాడు. అధిక వడ్డీ ఆశ చూపి ప్రజలను నమ్మించేవాడు. ఈ క్రమంలో 2021 నాటికి 48మంది బా?ధితుల నుంచి రూ.2.50లక్షలు, రూ.5లక్షలు, రూ.10లక్షలు చొప్పున చీటీల పేరుతో.. రూ.3,26,62,950 సేకరించాడు. అలాగే మరో 26 మంది బాధితుల నుంచి రూ.2,59,90,000 వసూలు చేసి కుటుంబంతో ఉడాయించాడు. దీంతో తాము మోసపోయామని గ్రహించి బాధితులు లబోదిబోమన్నారు. అప్పట్లో ఈ వ్యవహారంపై నరసన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ మేరకు అప్పుడు పోలీసులు దర్యాప్తు చేశారు. గణేష్.. చీటీలు, డిపాజిట్ల రూపంలో రూ.5.86కోట్లు వసూలు చేసి పరారైనట్టు అప్పట్లో గుర్తించారు. ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. అప్పటి సీఐడీ అడిషనల్ ఎస్పీ రవివర్మ ఈ కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి.. బాధితులు ఇచ్చిన వాంగ్మూలం మేరకు సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. అలాగే ఈ వ్యవహారంలో ఏ-1 గా ఉన్న కోరాడ గణేశ్వరరావు, అతని భార్య లక్ష్మీ, గణేశ్వరరావు వియ్యంకులు అంధవరపు సూర్యనారాయణ, భారతిపై కేసులు నమోదు చేశారు. చీటీల పేరిట మోసాలకు పాల్పడినట్టు నిర్ధారించి.. వారిని అరెస్టు చేశారు. అయితే నమ్మించి ఖాతాదారులను నట్టేట ముంచిన గణేష్ చర, స్థిరాస్తులపై కూడా సీఐడీ అధికారులు నిఘా పెట్టారు. ఎల్ఐసీ, పోస్టల్, ఇతర ప్రైవేటు బీమా సంస్థల్లో ఉన్న రూ.15.84లక్షలు చరాస్తులు జప్తునకుగానూ ప్రభుత్వానికి నివేదించారు. ఈ ఆస్తులు జప్తు చేయాలని ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ తరహా కేసు నరసన్నపేట పట్టణంలో ఇదే మొదటిది కావడం గమనార్హం. కాగా.. గణేష్ చీటీలు, డిపాజిట్ల రూపంలో రూ.5.86కోట్లు వరకూ దోచుకోగా.. ఈ వ్యవహారంలో నిందితులుగా ఉన్న నలుగురు పేరిట కేవలం రూ.15.84లక్షలు మాత్రమే చరాస్తులు గుర్తించారు.